సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SK1 one NEWS HD

www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 189 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | సోమవారం 28-09-2026




## బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసింది

- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురుచూస్తోంది
- బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- సూర్యాపేట జిల్లాలో 3 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు
- నియోజకవర్గంలో లక్షకుపైగా కొత్త కార్డుల పంపిణీ

బీజేపీ ఓటు చోరీ చేసి ప్రజలను మోసం చేసిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావాలని దేశం ఎదురు చూస్తోందని పేర్కొన్నారు. నిస్సదేహంగా రాహుల్ ప్రధాని కానున్నారని చెప్పుకొచ్చారు. ఈరోజు (ఆదివారం) సూర్యాపేట - మిగతా 2 లో

## అన్నీ ఇచ్చినా 'ఆబ్సెంట్' జాబితాలోకి



- అడిగితే కొత్తగా అప్లై చేసుకోవాలంటూ ఉచిత సలహాలు
- సర్‌లో భాగంగా బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలను నింపి ఇచ్చినా సమస్యలు తలెత్తుతున్నాయి
- చిరునామా దొరకలేదంటూ అనేకమంది పేర్లను ఏఎస్‌డీడీ జాబితాలో చేరుస్తున్నారు
- ఇదేమిటని ప్రశ్నిస్తే కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటూ బీఎల్‌వోలు ఉచిత సలహాలిస్తున్నారు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఉప్పుగూడకు చెందిన ఓ కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉన్నారు. వారు ప్రత్యేక - మిగతా 2 లో

## విజయదశమి నాటికి మెట్రో స్వాధీనం!

- అధికారులకు లక్ష్యం విధించిన ప్రభుత్వం
- మెట్రో స్వాధీన ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది
- విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సర్కారు లక్ష్యం విధించింది
- రుణ సమీకరణ యత్నాలు ఫలించనట్లయితే ప్రత్యామ్నాయ మార్గాలేమిటనే దానిపై ఆలోచన చేస్తోంది



**హైదరాబాద్ :** విజయదశమి నాటికి మెట్రో మొదటిదశ స్వాధీనం చేసుకునే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని విధించింది. కేంద్రం సూచించినట్లుగా మెట్రో ఈ బాధ్యతను ఎస్‌బీఐ క్యాప్స్‌కు ఇదివరకే అప్పగించింది. ఈ సంస్థ గుజరాత్ గిఫ్ట్‌సిటీ, ముంబయిలోని బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. కానీ బ్యాంకులు చెప్పే వడ్డీ రేటే ప్రధాన సమస్యగా మారింది. మెట్రోను స్వాధీనం చేసుకోవాలంటే పలు బ్యాంకుల నుంచి ఎల్‌అండ్‌టీ సంస్థ తీసుకున్న రూ.13,600 కోట్ల రుణాలను ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ రుణాలపై సరాసరిన ఏడెనిమిది శాతం వరకు వడ్డీ ఉన్నందున అంతకంటే - మిగతా 2 లో

## విజయవాడలో సచివాలయ ఉద్యోగుల ధర్నా

- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- విజయవాడలో స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ధర్నా చేపట్టారు
- ధర్నా చౌక్ వద్దకు పెద్ద సంఖ్యలో సచివాలయ సిబ్బంది చేరుకుని నిరసన తెలిపారు
- విజయవాడలో సచివాలయ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనతో తీవ్ర ఉద్రిక్తత
- ధర్నా చౌక్‌కు వెళ్లకుండా ఉద్యోగులను అడ్డుకున్న పోలీసులు, పలువురి అరెస్ట్
- ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి డీఎస్‌బీవీ స్వామి హామీ
- రాజకీయ లబ్ధి కోసమే కొందరు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆరోపణ
- లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని ఉద్యోగుల స్పష్టీకరణ




**అమరావతి :** పదోన్నతులు కల్పించడం సహా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇవాళ స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు విజయవాడ ధర్నా చౌక్ వద్దకు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో వారిని పోలీసులు అడ్డుకోవడంతో అలంకార్ కూడలి వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. అక్కడికి చేరుకున్న పోలీసులు బలవంతంగా వారిని తరలించేందుకు యత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో ఉద్యోగులు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కొంతమంది మహిళా ఉద్యోగులను బలవంతంగా వాహనాలు ఎక్కించినా వారిలో పలువురు బస్సు కిటికీల్లో నుంచి కిందికి దూకేశారు. మరికొంతమందిని తరలించాలని చూసినా వాహనాలకు ఉద్యోగులు అడ్డుపడ్డారు. దీంతో చేసేది లేక పోలీసులు చేతులెత్తేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఇవ్వాల్సిన పదోన్నతులతో పాటు ఇతర అంశాలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎంత చెప్పినా వారు వినకపోవడంతో యూనియన్ నాయకులు, సచివాలయ ఉద్యోగులను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలించారు. "గత ఏడు సంవత్సరాల క్రితం సచివాలయ ఉద్యోగులుగా రిక్రూట్ అయ్యాం. ఇప్పటికీ మా ప్రమోషన్లపై ఎలాంటి స్పష్టత లేదు. ఎన్నిసార్లు అధికారులను - మిగతా 2 లో



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా 'చిప్' ప్రణాళిక

- రానున్న ఐదేళ్లలో క్షేత్రస్థాయి సమస్యలను చక్కదిద్ది, వైద్య రంగాన్ని బలోపేతం చేయడంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది
- ఈ క్రమంలోనే 'క్యాపిటల్ హెల్త్ ఇన్వెస్టిమెంట్ ప్లాన్' 2026-2031ను రూపొందించింది

**అమరావతి :** ప్రాణాంతక క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స కోసం రోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితికి చెక్ పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఆసుపత్రుల్లో భవనాలు, మౌలిక వసతులు, వైద్య సిబ్బంది కొరతను శాశ్వతంగా పరిష్కరించేలా సమగ్ర - మిగతా 2 లో

## ఈ నెల 29న రామాపురంలో చంద్రబాబు, పవన్ పర్యటన



- ఈ నెల 29న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం ప్రారంభం
- నెల్లూరు జిల్లా రామాపురంలో సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ పర్యటన
- గ్రామాల అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు
- పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే
- సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పిలుపు

**అమరావతి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'పల్లె పండుగ 3.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ నెల 29న నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలోని రామాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. వీరి పర్యటనతో రామాపురంలో సందడి వాతావరణం నెలకొంది. - మిగతా 2 లో

## ఉగ్రవాదంపై భారత్ ఉక్కుపాదం



- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను గుర్తుచేసిన ప్రధాని మోదీ
- 138వ మన్ కీ బాత్ కార్యక్రమం
- 2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ
- భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి
- జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు

**ఢిల్లీ :** ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని తెలిపారు. ఉగ్రవాదానికి బలమైన, నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందనే విషయాన్ని భారత్ స్పష్టం చేసిందని తెలిపారు. 2016 పాకిస్థాన్‌లో - మిగతా 2 లో

## భారత రైల్వేలో కొత్త శకం

- దేశంలోనే తొలి ఎల్ఎన్‌జీ రైలును ప్రారంభించిన అమిత్ షా
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం




**ఢిల్లీ :** భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి - మిగతా 2 లో


## ఆగస్టులో భారత్‌లో 62 విద్వేష ఘటనలు

- సియాసత్.కామ్ నెలవారీ ట్రాకర్‌లో వెల్లడి
- ముస్లింలు, క్రిస్టియన్లు, దళితులే ప్రధాన లక్ష్యం
- ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్‌లో అత్యధిక కేసులు
- భౌతిక దాడులు, ప్రార్థనలకు ఆటంకాలు, విద్వేష ప్రసంగాలు నమోదు

2 లో..

## నేటి నుంచి బ్యాంకులు బంద్

- నిలిచిపోయే సేవలు ఏమిటి కొనసాగేవి ఏవి
- సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె
- 5 రోజుల పని వారం, పెన్షన్ తదితర డిమాండ్లతో సమ్మెకు పిలుపు
- ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నిలిచిపోనున్న నగదు, చెక్ సేవలు
- యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలకు అంతరాయం ఉండదు




**ఢిల్లీ :** దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులకు ఇది ముఖ్యమైన సమాచారం. 'యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్' (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగుతున్నాయి. సెప్టెంబర్ 28 (సోమవారం) నుంచి సెప్టెంబర్ 30 (బుధవారం) వరకు ఈ సమ్మె జరగనుంది. దీంతో బ్యాంకు బ్రాంచులలో అందించే పలు కీలక సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలన్నది బ్యాంకు యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా ఉంది. దీంతో పాటు పెన్షన్ ప్రయోజనాల్లో మార్పులు, ఇతర సర్వీస్ సంబంధిత సమస్యలను - మిగతా 2 లో

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

ఎస్సై నాగార్జున



**ప్యాపిలి, సెప్టెంబర్ 27 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు ఎస్సై నాగార్జున ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున మాట్లాడుతూ రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగినవారు, చెడు నడత కలిగిన వ్యక్తులు ఇకపై ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలని హితవు పలికారు. ప్రశాంతమైన వాతావరణానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. కుటుంబ సభ్యులు, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ మంచి మార్గంలో నడవాలని సూచించారు.

## కోట్ల ఆశయాలే స్ఫూర్తి

టీడీపీ నాయకులు



**ప్యాపిలి, సెప్టెంబర్ 27 (సీమ కిరణం న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ కోట్ల విజయభాస్కరరెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని ప్యాపిలి పట్టణంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రజా సేవకు అంకితమైన నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కోట్ల విజయభాస్కరరెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవ చేయాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## డోన్ లో ఘనంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి 25 వర్ధంతి వేడుకలు





**డోన్ టౌన్, సెప్టెంబర్ 27,(సీమ కిరణం న్యూస్):** మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, అపార ప్రజాభిమానాన్ని సంతరించుకున్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని డోన్ పట్టణంలో కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి రాజకీయ పంథా, ప్రజల పట్ల ఆయనకున్న మమకారం, రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను సాకారం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

## మీ ఇంటి గోడలు పగుళ్లు లేకుండా ఉండాలా? నిర్మాణంలో ఈ 5 ట్రిక్స్ పాటిస్తే చాలు..!

ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించే ముందే తుది ఫ్లోర్ ప్లాన్లు, వర్కింగ్ డ్రాయింగ్స్ సిద్ధంగా ఉండాలి. ఇది డోర్, విండో పొజిషన్స్, కొలతలు వంటి వాటిపై స్పష్టతను ఇస్తుంది. సరైన ప్రణాళిక లేకపోతే గోడలను పగలగొట్టి మళ్లీ నిర్మించాల్సి వస్తుంది (రీ-వర్క్). కొత్తగా కట్టిన ఇళ్లలో సైతం కొద్ది సంవత్సరాల్లోనే గోడలకు పగుళ్లు రావడం, తడి చేరి పెయింట్ ఊడిపోవడం వంటి సమస్యలు సర్వసాధారణంగా చూస్తుంటాం. దీనికి ప్రధాన కారణం నిర్మాణ దశలో నాణ్యత ప్రమాణాలను పాటించకపోవడం. మీ ఇంటికి ఇలాంటి సమస్యలు రాకుండా పటిష్టమైన గోడలను నిర్మించడానికి ఐదు కీలకమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలంటున్నారు బిల్డర్లు, మేస్త్రీలు వారు తెలిపిన వివరాల ప్రకారం..

### 1. నాణ్యమైన మెటీరియల్ ఎంపిక:

గోడ నిర్మాణానికి ఉపయోగించే ఇటుక, సిమెంట్, ఇసుక, నీరు నాణ్యత చాలా ముఖ్యం.

ఇటుకలు: మంచి నాణ్యత గల ఇటుకలను ఎంచుకోవడం గోడ బలానికి మూలం. ఇటుకలను గోడలో పెట్టే ముందు కచ్చితంగా తడపాలి. లేకపోతే, ఇటుకలు మోర్టార్‌లోని నీటిని పీల్చుకొని, మోర్టార్ త్వరగా ఆరిపోయి హెయిర్‌లైన్ పగుళ్లకు దారితీస్తుంది.

**ఇసుక:** నది ఇసుక వాడినప్పుడు, అందులో మట్టి కణాలు, పెద్ద రాళ్లు, ప్లాస్టిక్ లేదా గడ్డి వంటి సేంద్రీయ పదార్థాలు లేకుండా చూసుకోవాలి. ఇవి మోర్టార్ బలాన్ని తగ్గిస్తాయి.

**సిమెంట్:** తయారీ తేదీని తప్పకుండా తనిఖీ చేయండి. రెండు-మూడు నెలల లోపు తయారుచేసిన సిమెంటునే కొనాలి. సిమెంట్ బ్యాగు తెరిచినప్పుడు గడ్డలు కట్టకుండా ఉండాలి. చేతితో తాకినప్పుడు చల్లగా ఉండాలి. వేడిగా ఉంటే అలాంటి సిమెంట్ కొనకూడదు.

**నీరు:** నిర్మాణం సమయంలో ఉప్పు నీటిని (సాల్ట్ వాటర్) అస్సలు ఉపయోగించకూడదు. సాల్ట్ వాటర్ వాడటం వల్ల గోడలపై తెల్లటి మరకలు, పెయింట్ పీల్ అవుట్ అవ్వడం, గోడలలో నిరంతరం తడి ఉండటం జరుగుతుంది. ఉప్పు నీటిలోని సోడియం కార్బోనేట్ వాతావరణంలోని తేమను నిల్వ ఉంచుకొని ఈ సమస్యలకు కారణమవుతుంది. ఇది ప్లాస్టరింగ్‌కు, ఇటుకల బలానికి నష్టం కలిగిస్తుంది. క్యూరింగ్, కాంక్రీట్, ప్లాస్టరింగ్, బ్రిక్ వర్క్ దేనికీ ఉప్పు నీటిని వాడకూడదు.

# మీ ఆధార్‌పై ఎవరైనా సిమ్ తీసుకున్నారా? కేవలం 5 నిమిషాల్లో కనిపెట్టేయండి..!



గా×వీ ఋతీసం: మీ పేరు మీద జారీ చేసిన మొబైల్ కనెక్షన్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం ద్వారా మీ గుర్తింపును ఉపయోగించి అదనపు సిమ్‌లు ఏవీ జారీ చేయలేదని నిర్ధారించుకోవచ్చు. ఇది గుర్తింపు దుర్వినియోగం, నకిలీ ఖాతాలు, మొబైల్ నంబర్ మోసాల ప్రమాదాన్ని.నేటి కాలంలో మొబైల్ నంబర్ మన గుర్తింపులో ఒక ముఖ్యమైన భాగం, ఇది అనేక నిత్యావసర సేవలతో ముడిపడి ఉంది. మొబైల్ నంబర్‌ను బ్యాంకింగ్, యూపీఐ, సోషల్ మీడియా, అనేక ఇతర డిజిటల్ ఖాతాలలో ఉపయోగిస్తారు. ఇటువంటి పరిస్థితులలో మీ అనుమతి లేకుండా మీ ఆధార్ సమాచారాన్ని ఉపయోగించి ఒక సిమ్ జారీ అయినట్లయితే అది మీకు ఇబ్బందులకు కారణం కావచ్చు. టెలికమ్యూనికేషన్స్ శాఖ (ఐశీ) ప్రకారం, మీ పేరు మీద జారీ చేసిన సిమ్ కార్డు ఏదైనా నేరంలో భాగంగా ఉన్నట్లు తేలితే, మీకు రూ. 50 లక్షల వరకు జరిమానా, 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు.

### ఆధార్‌పై జారీ చేయబడిన సిమ్‌ను ఎలా తనిఖీ చేయాలి?

ముందుగా గాఖీజుగా అధికారిక వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయండి.

మీ యాక్టివ్ మొబైల్ నంబర్‌ను ఇక్కడ నమోదు చేయండి. ఆ తర్వాత, స్క్రీన్‌పై కనిపించే క్యాప్చాను పూరించి, 'రిక్వెస్ట్ గాూ'పై క్లిక్ చేయండి.

మీ మొబైల్ నంబర్‌కు ఒక గాూ వస్తుంది. గాూని నమోదు చేసి లాగిన్ అవ్వండి.

లాగిన్ అయిన తర్వాత, మీ పేరు మీద జారీ చేసిన మొబైల్ నంబర్ల జాబితా స్క్రీన్‌పై కనిపిస్తుంది.

ఇందులో వివిధ టెలికాం కంపెనీల కనెక్షన్‌లు కూడా ఉండవచ్చు.

మీకు తెలియని నంబర్ కనిపిస్తే ఏమి చేయాలి?

జాబితాలో కనిపించే ప్రతి మొబైల్ నంబర్‌ను జాగ్రత్తగా తనిఖీ చేయండి. ఒక నంబర్ మీకు లేదా మీ కుటుంబ సభ్యులలో ఎవరికీ చెందినది కాకపోతే, దానిని రిపోర్ట్ చేయవచ్చు. ఇందుకోసం, 'నా నంబర్ కాదు' (చీశీ ఎం అబఎవతీ) అనే ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. మీకు ఎటువంటి సమాచారం లేని నంబర్ కోసం దీనిని ఉపయోగించండి. ఇది ఆ కనెక్షన్‌ను మూసివేసే ప్రక్రియను ప్రారంభించగలదు. ఒకవేళ ఒక నంబర్ గతంలో మీది అయి ఉండి, మీకు ఇప్పుడు దాని అవసరం లేకపోతే, 'అవసరం లేదు' (చీశీ తీవనబఱతీవం) అనే ఎంపికను ఎంచుకోవచ్చు. అదే సమయంలో మీది అయి ఉండి, మీరు ఉపయోగిస్తున్న నంబర్ కోసం 'అవసరం' (=వనబఱతీవం) అనే ఎంపికను ఎంచుకోండి. అభ్యర్థన సమర్పించిన తర్వాత సంబంధిత టెలికాం ఆపరేటర్, శాఖ విధానాల ప్రకారం విషయంపై విచారణ జరిపి, తదుపరి చర్యలు తీసుకుంటారు.

### ఈ విచారణ ఎందుకు అవసరం?

మీ పేరు మీద జారీ చేసిన మొబైల్ కనెక్షన్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం ద్వారా మీ గుర్తింపును ఉపయోగించి అదనపు సిమ్‌లు ఏవీ జారీ చేయలేదని నిర్ధారించుకోవచ్చు. ఇది గుర్తింపు దుర్వినియోగం, నకిలీ ఖాతాలు, మొబైల్ నంబర్ మోసాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అందుకే మీరు చాలా కాలంగా మీ పేరు మీద జారీ చేసిన మొబైల్ నంబర్‌లను తనిఖీ చేయనట్లయితే గాఖీజుగా పోర్టల్‌ను సందర్శించి ఒకసారి తప్పకుండా తనిఖీ చేయండి.

# రైల్వే స్టేషన్లలో 'పసుపు రంగు గీత' ఎందుకు ఉంటుందో తెలుసా? దీని సీక్రెట్ ఇదే!

రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారాలపై ఉండే పసుపు గీతలు ప్రయాణికులకు భద్రతా సరిహద్దుగా, దృష్టి లోపం ఉన్నవారికి మార్గదర్శకంగా పనిచేస్తాయి. దృష్టి లోపం ఉన్నవారికి సహాయపడటానికి ఈ గీతలను 1960వ దశకంలో జపాన్‌లో మొదటిసారిగా ఏర్పాటు చేశారు. వారు తమ పాదాలను తాకడం. 1960వ దశకంలో జపాన్‌లో దృష్టి లోపం ఉన్నవారి కోసం అభివృద్ధి చేసిన స్పర్శ ద్వారా పనిచేసే పసుపు గీత. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రైలు, మెట్రో స్టేషన్లలో తప్పనిసరి భద్రతా సదుపాయంగా ఉంది. గట్లు, గాడులతో కూడిన ఈ పసుపు గీత, అంధులు తమ పాదాలను స్పృశిస్తూ ప్లాట్‌ఫారమ్ అంచులు, మెట్లు, ఎలివేటర్లు, టికెట్ కౌంటర్ల వంటి ప్రదేశాలకు సురక్షితంగా చేరుకోవడానికి మార్గనిర్దేశం చేస్తుంది. తక్కువ ఛార్జీ, సురక్షితమైన ప్రయాణం, అధిక వేగం కారణంగా సామాన్య ప్రజలు కూడా రైలులో ప్రయాణించడానికే ఇష్టపడతారు. ఆ విధంగా మనం రైల్వే స్టేషన్లకు వెళ్ళినప్పుడు ప్లాట్‌ఫారమ్‌పై పసుపు గీతలను చూస్తూనే ఉంటాం. ఈ పసుపు గీతలు అలంకరణ కోసం కాకుండా, భద్రత కోసం ఏర్పాటు చేసిన ముఖ్యమైన చిహ్నాలని మీకు తెలుసా? రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారాల అంచున వేసిన ఈ భద్రతా చిహ్నం, ప్రయాణికులు పట్టాలకు దూరంగా ఉండి, సురక్షిత దూరాన్ని పాటించాలని గుర్తు చేస్తుంది. ప్లాట్‌ఫారమ్ అంచుకు మరీ దగ్గరగా నిలబడటం చాలా ప్రమాదకరం. ఈ పసుపు గీత రైళ్లు స్టేషన్లకు వచ్చేటప్పుడు, బయలుదేరేటప్పుడు లేదా స్టేషన్ల గుండా వెళ్ళేటప్పుడు ప్రమాదవశాత్తు కాలు జారడం, జారిపడటం, రైళ్లను ఢీకొనడాన్ని నివారించడంలో సహాయపడుతుంది.



రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారాలపై ఉండే పసుపు గీతలు ప్రయాణికులకు భద్రతా సరిహద్దుగా, దృష్టి లోపం ఉన్నవారికి మార్గదర్శకంగా పనిచేస్తాయి. దృష్టి లోపం ఉన్నవారికి సహాయపడటానికి ఈ గీతలను 1960వ దశకంలో జపాన్‌లో మొదటిసారిగా ఏర్పాటు చేశారు. వారు తమ పాదాలను తాకడం ద్వారా దారి కనుక్కోగలిగేలా ఈ లైన్లను రూపొందించారు. ఈ పద్ధతి తరువాత ప్రపంచవ్యాప్తంగా వ్యాపించింది. భారతదేశంతో సహా అనేక దేశాల్లోని రైలు, మెట్రో స్టేషన్లలో ఇది ఒక తప్పనిసరి భద్రతా చర్య.

### శాస్త్రీయ కారణం:

దీని వెనుక ఉన్న శాస్త్రీయ కారణం ఏమిటంటే అధిక వేగంతో వెళ్లే రైళ్లు తీవ్రమైన గాలి ప్రసరణను, పీడన మార్పులను సృష్టిస్తాయి. ఈ శక్తులు వదులుగా ఉన్న వస్తువులను లాగగలవు లేదా ఒక వ్యక్తి సమతుల్యతను ప్రభావితం చేయగలవు. అత్యంత తీవ్రమైన ఏరోడైనమిక్ ప్రభావాలకు ఆవల ఉన్న సురక్షిత ప్రాంతాన్ని సూచించడానికి పసుపు గీత ఉద్దేశించారు. ప్లాట్‌ఫారమ్ అంచున ఉన్న పసుపు గీత భద్రతా హెచ్చరిక గీతగా పనిచేస్తుంది. వేగంగా కదిలే రైళ్ల వల్ల ఏర్పడే పీడన ప్రభావం, వేగం కారణంగా అంచున నిలబడి ఉన్న వ్యక్తులు పట్టాల వైపు లాగవచ్చు అందువల్ల, రైలు రాకపోకలు సాగించేటప్పుడు ప్రయాణికులు పసుపు గీత వెనుక నిలబడేలా చూడటానికే ఆ పసుపు గీత ఉంటుంది. ఇది రద్దీ సమయాల్లో, అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది ప్రాణాలను కాపాడే ఒక సాధారణ భద్రతా చర్య. ఇది సాధారణంగా అనిపించినప్పటికీ, పసుపు గీత ఒక ముఖ్యమైన రైల్వే భద్రతా సాధనం. ఇది ప్రయాణికులను సురక్షిత దూరం పాటించేలా ప్రోత్సహిస్తుంది. "బ్రెయిలీ పేవ్‌మెంట్లు" లేదా "టెంజి పేవ్‌మెంట్లు" అని కూడా పిలిచే స్పర్శాత్మక పేవ్‌మెంట్‌ను 1965లో జపాన్‌లో సెయిచి మియాకే కనుగొన్నారు. దృష్టి లోపం ఉన్న వ్యక్తులు సురక్షితమైన మార్గాలను గుర్తించడానికి, కాలిబాట అంచులు లేదా కూడళ్ల వంటి ప్రమాదాలను పసిగట్టడానికి సహాయపడటానికి దీనిని మొదట రూపొందించారు. దీనిని

# డ్రైవింగ్ లైసెన్స్‌కి మొబైల్ నంబర్ లింక్ చేయలేదా? ప్రభుత్వ నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..




డ్రైవింగ్ లైసెన్సుల కోసం మొబైల్ నంబర్ అప్‌డేట్‌లకు సంబంధించిన వార్తలతో పాటు, మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. వాట్సాప్, ఎస్ఎంఎస్, లేదా సోషల్ మీడియా లింక్ ద్వారా లైసెన్స్ అప్‌డేట్ అని చెప్పుకునే వెబ్‌సైట్ నుండి మీకు ఏదైనా. మీకు డ్రైవింగ్ లైసెన్స్ (ఖా) ఉండి, 2026 సెప్టెంబర్ 25వ తేదీలోగా ఖాలో మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయకపోతే, లైసెన్స్ సస్పెండ్ అవుతుందని ఇప్పటికే మీకు సందేశం వస్తే ఎలాంటి టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం, సెప్టెంబర్ 25వ తేదీలోగా మీ డ్రైవింగ్ లైసెన్స్‌ను మొబైల్ నంబర్‌తో అనుసంధానించకపోతే, అది రద్దు చేయబడుతుందనే వాదన కొంతకాలంగా సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. డ్రైవింగ్ లైసెన్స్ హోల్డర్లను పరివాహన్ పోర్టల్‌లో తమ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసి ఉంచమని కోరారు. కానీ సెప్టెంబర్ 25 తర్వాత, మొబైల్ నంబర్ అప్‌డేట్ చేయని ప్రతి డ్రైవింగ్ లైసెన్స్ ఆటోమేటిక్‌గా సస్పెండ్ అవుతుందనే దానిపై ఎలాంటి క్లారిటీ లేదు.

### మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయమని ప్రభుత్వం ఎందుకు కోరుతోంది?

డ్రైవింగ్ లైసెన్సులపై మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేయాలనే నిబంధన అధికారిక పరివాహన్ వ్యవస్థలో ఖచ్చితంగా ఉంది. లైసెన్స్ హోల్డర్లు, రిజిస్టర్డ్ మొబైల్ ఫోన్ యజమానులు తమ మొబైల్ నంబర్లను వాహన్, సారథి పోర్టల్‌లలో అప్‌డేట్ చేయాలని సూచించింది. ప్రభుత్వం ప్రకారం, ఇది రికార్డులోని సమాచారాన్ని సంపూర్ణంగా, కచ్చితంగా, అప్‌డేట్‌గా ఉంచడానికి సహాయపడుతుంది. ఆన్‌లైన్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. అంటే మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడానికి ఖాని సందర్శించాల్సిన అవసరం లేదు. అయితే, సెప్టెంబర్ 25వ తేదీ తర్వాత లైసెన్సులు వాటంతట అవే రద్దు అవుతాయనేదానిపై ఖచ్చితమైన సమాచారం లేదని గుర్తించాలి. మీరు ఇంకా మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయకపోతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతుందని భావించకండి. అయితే దీని అర్థం మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడం అవసరం లేదని కాదు.

### మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవడం ఎందుకు ముఖ్యం?

డ్రైవింగ్ లైసెన్స్ చాలా సంవత్సరాల క్రితం తీసుకున్నట్లయితే, అందులో నమోదైన మొబైల్ నంబర్ ఇప్పుడు వాడుకలో లేకపోవచ్చు. చాలా మంది తమ నంబర్‌ను మార్చుకున్నారు, మరికొన్ని మొబైల్ నంబర్లు పాత రికార్డులలో ఉండకపోవచ్చు. ఇలాంటి పరిస్థితిలో ఆన్‌లైన్ రవాణా సేవలను ఉపయోగించేటప్పుడు సమస్యలు తలెత్తవచ్చు. కొన్ని సేవలకు గాూ లేదా ఇతర ధృవీకరణ అవసరం కావచ్చు. రికార్డులలో సరైన మొబైల్ నంబర్ ఉండటం వలన ముఖ్యమైన సమాచారాన్ని పొందడంలో కూడా సహాయపడుతుంది. అందుకే పరివాహన్ పోర్టల్ ప్రజలను తమ మొబైల్ నంబర్లను అప్‌డేట్‌గా ఉంచుకోవాలని విజ్ఞప్తి చేస్తోంది.

### ఇలాంటి వైరల్ సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండండి:

డ్రైవింగ్ లైసెన్సుల కోసం మొబైల్ నంబర్ అప్‌డేట్‌లకు సంబంధించిన వార్తలతో పాటు, మరో ముఖ్యమైన విషయం కూడా ఉంది. వాట్సాప్, ఎస్ఎంఎస్, లేదా సోషల్ మీడియా లింక్ ద్వారా లైసెన్స్ అప్‌డేట్ అని చెప్పుకునే వెబ్‌సైట్ నుండి మీకు ఏదైనా సందేశం వస్తే, వెంటనే మీ సమాచారాన్ని నమోదు చేయవద్దు. నకిలీ వెబ్‌సైట్లు లేదా యాప్‌లకు దూరంగా ఉండాలని, అలాగే ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, లేదా చెల్లింపు వివరాల వంటి సున్నితమైన సమాచారాన్ని తెలియని లింకుల ద్వారా పంచుకోవద్దని అధికారిక ఇ-చలాన్ పోర్టల్ కూడా ప్రజలకు సూచిస్తోంది.

# భర్త చనిపోయినా ఆగని లోన్ రికవరీ..

## భార్య ఖాతా నుంచి రూ.17.30 లక్షలు కట్.. కోర్టుకు చేరిన కేసు..!

అంబేష్‌కు ఇచ్చిన రుణాన్ని వసూలు చేసేందుకు ఎస్‌బిఐ అతని భార్య ఖాతా నుంచి రూ.17,29,999 తగ్గించింది. అంబేష్ ఒక జీవిత బీమా పాలసీని కూడా తీసుకున్నాడు. దాని కింద రూ.50 లక్షలు అతని భార్య ఖాతాలో జమ అయ్యాయి. ఈ మొత్తం. రుణాలను వసూలు చేయడానికి బ్యాంకులకు వివిధ అధికారాలు ఉంటాయి. అయితే, ఒక కేసులో మరణించిన వ్యక్తి భార్య ఖాతా నుండి తీసివేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని అలహాబాద్ హైకోర్టు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కి మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. కౌశాంబి జిల్లాలోని ఒక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన అంబేష్ కుమార్, ఎస్‌బిఐ నుండి వ్యక్తిగత రుణం తీసుకున్నాడు. గత జూన్‌లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో అంబేష్ మరణించాడు.

### వితంతువు ఖాతా నుండి రూ. 17.30 లక్షలు:

లైవ్ లా కథనం ప్రకారం, అంబేష్‌కు ఇచ్చిన రుణాన్ని వసూలు చేసేందుకు ఎస్‌బిఐ అతని భార్య ఖాతా నుంచి రూ.17,29,999 తగ్గించింది. అంబేష్ ఒక జీవిత బీమా పాలసీని కూడా తీసుకున్నాడు. దాని కింద రూ.50 లక్షలు అతని భార్య ఖాతాలో జమ అయ్యాయి. ఈ మొత్తం నుంచి ఎస్‌బిఐ రూ.17,29,999 తగ్గించింది. అంబేష్ భార్య బ్యాంకు చర్యను కోర్టులో సవాలు చేశారు. తాను బ్యాంకు నుంచి రుణం తీసుకోలేదని, ఆ రుణానికి తాను హామీదారుగా కూడా లేనని ఆమె వాదించింది. అందువల్ల తన ఖాతా నుంచి డబ్బు తగ్గించే హక్కు బ్యాంకుకు లేదని ఆమె స్పష్టం చేసింది.


### విచారణలో కోర్టు ఏమి చెప్పింది?

ఈ కేసును విచారిస్తున్న జస్టిస్ జె.జె. మునీర్, ఇంద్రజిత్ శుక్లాలతో కూడిన ధర్మాసనం, ఎస్‌బిఐ రుణ ఒప్పందంలోని క్లాజ్ 18(ఱఱ) గురించి వెల్లడించింది కోర్టు. అయితే, ప్రాథమికంగా, వితంతువుకు అందిన బీమా సొమ్ము నుండి మృతుని రుణాన్ని వసూలు చేయడానికి ఇది బ్యాంకుకు అధికారం ఇవ్వడం లేదు. ఆ మహిళకు అందిన బీమా సొమ్ము మృతుని ఆస్తి కాదని, అది లబ్ధిదారుని ఆస్తి అని కోర్టు పేర్కొంది. బీమా సొమ్ము అనేది మృతుడు తన వారసులకు వదిలిపెట్టిన ఆస్తిలో భాగం కాదని, అది లబ్ధిదారుడు తన సొంత హోదాలో పొందే ఒక సామాజిక భద్రతా చర్య లేదా ప్రయోజనం అని కోర్టు పేర్కొంది.

## రోజువారీ డేటా, 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్.. తక్కువ ధరకే..!


జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా రీఛార్జ్ ధరల పెంపుతో అనేక మంది యూజర్లు కు పోర్టింగ్ అవుతున్నారు. దీంతోపాటు 4+, 5 నెట్ వర్క్ అందుబాటులోకి రానుండడం, తక్కువ ధరకే మెరుగైన ప్రయోజనాలు అందించడంతో వైపు మొగ్గుచూప ౹తున్నారు. దీంతోపాటు ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) తక్కువ ధరలో అధిక డేటాతో కూడిన ప్రయోజనాలను అందిస్తోంది.ప్రస్తుతం అనేక ఆకట్టుకొనే ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ లను అందిస్తోంది. ఇతర ప్రైవేటు టెలికాం సంస్థల ప్లాన్ ల ధరలతో పోలిస్తే తక్కువ ధరకే సేవలు అందిస్తోంది. ఇటీవల 30 రోజుల వ్యాలిడిటీతో తక్కువ ధర రీఛార్జ్ ప్లాన్ అందుబాటులోకి వచ్చింది. మరియు 2 రోజువారీ డేటాను కూడా పొందవచ్చు. రూ.229 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ ద్వారా 30 రోజుల వ్యాలిడిటీని పొందవచ్చు. అన్‌లిమిటెడ్ కాలింగ్, రోజువారీ 100 లను అందిస్తోంది. ఈ ప్లాన్ లో భాగంగా రోజువారీ 2 డేటాను వినియోగించుకోవచ్చు. అంటే ప్లాన్ వ్యాలిడిటీలో 60 డేటాను పొందవచ్చు. 2 డేటాతో, 30 రోజుల వ్యాలిడిటీని కేవలం తక్కువ ధరకే అందిస్తోంది. దీంతోపాటు బీఎస్ఎన్ఎన్ రూ.1999 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ కాలింగ్ సహా రోజువారీ 100 లను పొందవచ్చు. దీంతోపాటు మొత్తంగా 600 హైస్పీడ్ డేటాను పొందవచ్చు. ఈ డేటా వ్యాలిడిటీ 365 రోజులు ఉంటుంది. అంటే రోజువారీ డేటా వినియోగంపై ఎటువంటి పరిమితి లేదు. దీంతోపాటు మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.2,399 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ ద్వారా 395 రోజుల వ్యాలిడిటీని కలిగి ఉంది. అంటే సగటున రూ.190 ఖర్చు కానుంది. ఈ ప్లాన్‌లో భాగంగా అన్‌లిమిటెడ్ కాలింగ్ సహా రోజుకు 100 లను పొందవచ్చు. రోజుకు 2 డేటాను పొందవచ్చు. ఈ ప్లాన్‌లో భాగంగా ట్యూన్స్, హార్డీ గేమ్స్, ఛాలెంజర్ అరీనా గేమ్స్ ప్రయోజనాలకు కూడా పొందవచ్చు.దీంతోపాటు తక్కువ ధరలో ఎక్కువ వ్యాలిడిటీ కలిగిన ప్లాన్ కోసం మరో రీఛార్జ్ ప్లాన్‌ను కలిగి ఉంది. ఈ రూ.197 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లో భాగంగా 70 రోజుల వ్యాలిడిటితో వస్తుంది. సిమ్ కార్డు యాక్టివ్‌గా ఉండాలనే భావించే వారికోసం ఈ ప్లాన్ ఉపయోగపడుతుంది. ఈ ప్లాన్‌లో భాగంగా మొదటి 15 రోజులపాటు రోజువారీ 2డేటా, కాలింగ్ సహా ప్రయోజనాలను పొందవచ్చు.గిజ్‌బాట్ తెలుగు వెబ్‌సైట్ గ్యాడ్జెట్లు సహా ఇతర టెక్ న్యూస్‌కు సంబంధించిన ఆసక్తికరమైన తాజా వార్తలను అందిస్తుంది. వివిధ సోషల్ మీడియాల ద్వారా సరికొత్త వార్తలను ఎప్పటికప్పుడు యూజర్లకు చేరవేస్తుంది. తాజా వార్తల కోసం సోషల్ మీడియా ఖాతాలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు. అలానే మీతోటి స్నేహితులతో ఈ వార్తను పంచుకోగలరు.

## విజయవంతంగా కక్ష్యలోకి ఈవోఎస్-08 ఉపగ్రహం, ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి..



ఇస్రో చేపట్టిన మరో ప్రయోగం విజయవంతమైంది. శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా శ్రీహరికోట ( షాంనుంచి ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్‌ను నింగిలోకి పంపింది.షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఈ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు.చిన్న చిన్న శాటిలైట్లను అభివృద్ధి చేయటం, అందుకు అనుకూలమైన పేలోడ్ పరికరాలను రూపొందించే లక్ష్యంలో భాగంగా ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది.ఇస్రో ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం.. విపత్తు నిర్వహణలో సాయపడటమే లక్ష్యం (వీడియోతో)'ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్' ఈవోఎస్-08ను (తక్కువ ఎత్తులోని భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఈ మిషన్ లక్ష్యం. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది

## ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్.. వస్తున్నారహో!



**ఏఐ ఏరియా**

**'నాకు ఒక్క గర్ల్‌ఫ్రెండ్ కూడా లేదు' అని ఇక ముందు బాధపడనక్కర్లేదు!**

**ఈ గర్ల్‌ఫ్రెండ్స్‌తో హాయిగా సంభాషించవచ్చు..**

**'నాకు ఒక్క గర్ల్‌ఫ్రెండ్ కూడా లేదు' అని ఇక ముందు బాధపడనక్కర్లేదు.**

ఎందుకంటే ఇప్పుడు ఏఐ గర్ల్‌ఫ్రెండ్ ట్రెండ్ నడుస్తోంది. ఈ గర్ల్‌ఫ్రెండ్స్‌తో హాయిగా సంభాషించవచ్చు. మనసులోని భావాలను పంచుకోవచ్చు. సలహాలు అడగవచ్చు. ఫొటోలు దిగవచ్చు. ప్రపంచవ్యాప్తంగా యువతలో ఎంతోమంది ఒంటరితనంలో బాధపడుతున్నారు. డిప్రెషన్ బారిన పడుతున్నారు. అలాంటి వారికి ఈ ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్ స్నేహహస్తాన్ని చాస్తున్నాయి.'నాకంటూ ఒకరు ఉన్నారు' అని భరోసా ఇస్తున్నాయి. ఏఐ డేటింగ్, ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్...లాంటి స్టార్టప్‌లు యూత్‌ను పలకరిస్తున్నాయి. 'హోస్లీ ఫ్యాన్స్' స్టార్టప్ ఇప్పటికే దూసుకుపోతుంది. 'వేర్‌యాజ్'లోని సౌలభ్యం ఏమిటంటే యూజర్లు ఐడియల్ వర్చువల్ గర్ల్‌ఫ్రెండ్‌ను క్రియేట్ చేసుకోవచ్చు.ఏఐ గర్ల్‌ఫ్రెండ్ చాట్-బాట్‌తో మరో మనిషితో మాట్లాడుతున్నట్లే కృత్రిమ గర్ల్‌ఫ్రెండ్‌తో సహజమైన భాషలో మాట్లాడవచ్చు. అడ్వాన్స్‌డ్ మోడల్స్ ఆఫ్ ఏఐలో 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ సిమ్యూలేటర్' ఒకటి. దీనిలో త్రీడి టెక్నాలజీ, ఏఆర్, వర్చువల్ రియాలిటీ ఫీచర్‌లు ఉంటాయి. మోస్ట్ రియలిస్టిక్ ఎక్స్‌పీరియన్స్‌ను యూజర్‌లకు చేరువ చేయడం ఏఐ గర్ల్‌ఫ్రెండ్ చాట్-బాట్ లక్ష్యం.

# అదరగొడుతున్న మ్యూచువల్ ఫండ్స్ ఎస్ఐపీ వృద్ధి.. పెట్టుబడిదారులకు పండగే..!




భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్ జూలైలో అత్యధికంగా రూ. 23,332 కోట్ల ఎస్ఐపీల ఇన్‌ఫ్లోను సాధించిందని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. ఈ ఇన్‌ఫ్లో జూన్‌లో రూ. 21,262 కోట్లుగా ఉంది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల ఇన్‌ఫ్లో ఇటీవలి పెరుగుదల కారణంగా మొత్తం మ్యూచువల్ ఫండ్ నిర్వహణలో ఆస్తులు (ఏయూఎం) జూన్‌లో 60.89 లక్షల కోట్ల నుంచి జూలైలో 64.69 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం గత నెలలో ఈక్విటీ ఫండ్స్‌లోకి మొత్తం ఇన్‌ఫ్లోలు 8.6 శాతం క్షీణించి రూ. 37,113.4 కోట్లకు చేరాయి. ఇది జూన్‌లో రూ. 40,608.19 కోట్లు ఉండగా, మ్యూచువల్ ఫండ్‌లలో ఈక్విటీ ఇన్‌ఫ్లో నమోదైన అత్యధికంగా మారింది. ఓపెన్-ఎండ్ ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు 41 నెలలుగా సజావుగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జూలైలో సెన్సెక్స్ 3.43 శాతం, నిఫ్టీ 3.92 శాతం పెరిగింది. రిటైల్ ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్‌లో నిరంతరం పెట్టుబడులు పెట్టడం వల్ల పరిశ్రమ వృద్ధి రేటు సానుకూలంగా ఉందని ఏఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని చెబుతున్నారు. ప్రస్తుతం రిటైల్ పెట్టుబడిదారుల ఆర్థిక వ్యూహంలో మ్యూచువల్ ఫండ్స్ ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. సెక్టోరల్ మరియు థీమాటిక్ ఫండ్స్‌లో గరిష్ట పెట్టుబడి కనిపిస్తోంది. జూలైలో ఈ విభాగంలో రూ.18,386.35 కోట్ల నికర పెట్టుబడి వచ్చింది. జూలైలో డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.1,19,587.60 కోట్ల నికర ఇన్‌ఫ్లో కూడా ఉంది. దీనికి విరుద్ధంగా జూన్‌లో రూ.1,07,357.62 కోట్ల నికర రాబడి నమోదైంది. స్వల్పకాలిక లిక్విడ్ ఫండ్ కేటగిరీలో రూ.70,060.88 కోట్లు, మనీ మార్కెట్ ఫండ్స్‌లో రూ.28,738.03 కోట్ల నికర ఇన్‌ఫ్లో ఉంది. జూలై పూర్తి నెలలో ఎఫ్‌పీఐలు ఈక్విటీ, డెట్‌లో రూ. 54,727 కోట్లను రాబట్టాయి. ఎన్ఎస్‌డిఎల్ డేటా ప్రకారం జూలైలో ఎఫ్‌పీఐలు ఈక్విటీలో రూ.32,364 కోట్లు, డెట్‌లో రూ.22,363 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఎఫ్‌పీఐ కార్యకలాపాలు గ్లోబల్ ఈక్విటీ మార్కెట్ల పనితీరు, డాలర్ ఇండెక్స్, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ సంఘటనల వల్ల ప్రభావితమవుతాయి.

# మీ ఫోన్ హ్యాక్ కాకూడదంటే ఈ టిప్స్ పాటించండి



ప్రస్తుత కాలంలో బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ ఆన్?లైన్?లోనే జరుగుతున్నాయి. దీంతో చాలా మంది బ్యాంకు లకు వెల్లడం మానేశారు. సులభంగా మొబైల్ బ్యాంకింగ్?, నెట్ బ్యాంకింగ్? చేయడానికే అలవాటు పడ్డారు.ఆన్‌లైన్ బ్యాంకింగ్ వల్ల ఆర్థిక కార్యకలాపాలు చాలా సులభతరంగా మారాయి. కానీ అదే సమయంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు నిరంతరం కొత్త కొత్త విధానాలతో వ్యక్తులను, సంస్థలను మోసాలకు పాల్పడుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ స్కామ్స్? గురించి.. డిజిటల్ పేమెంట్స్? మోసాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.భారతీయ అగ్ని క్షిపణి పితామహుడు ఆర్ఎన్ అగర్వాల్ కన్నుమూతప్రస్తుతం ఆన్లైన్ మోసాలు పెరిగాయి. ఓ లింక్ పంపి దానిని క్లిక్ చేయమని ప్రోత్సహించేలా మెసేజ్ పెడుతున్నారు. కొందరు గ్రహించి తిరస్కరిస్తున్నారు. కానీ మరి కొందరూ ఏదో ఆశతో నొక్కుతున్నారు. దీంతో వారికి తెలియకుండానే మీ ఖాతాలోని డబ్బు మాయమైపోతుంది. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా మొబైల్ ఫోన్ల ద్వారానే జరుగుతున్నాయి. అందువల్ల భద్రతా చర్యలు తీసుకోవాలి. సైబర్ స్కామర్‌లు స్కామ్‌లను నిర్వహించడానికి తరచుగా వినియోగదారు స్మార్ట్‌ఫోన్ %యాా%ని ఉపయోగిస్తారు. ఇవి మిమ్మల్ని రూపంలో హెచ్చరించగలవు. ఇది నిర్దిష్ట అప్లికేషన్‌లోని సున్నితమైన డేటాను లీక్ చేయగలదు. అందుకే స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఎప్పటికప్పుడు సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసుకోవాలి. దీనివల్ల మోసాల బారిన పడే ప్రమాదం తగ్గుతుంది. ఢిల్లీ- అమరావతి మధ్య ఇండిగో విమాన సర్వీసులు.. ఎప్పటి నుంచి అంటే..?సైబర్ నేరస్థులు తరచుగా స్పామ్, హానికరమైన లింక్‌లను రూపంలో పంపుతారు. లాభదాయకమైన ఆఫర్ల రూపంలో ఉంటాయి. ట్రస్ట్ లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా మీ మొబైల్‌ను హ్యాక్ చేయవచ్చు. సైబర్ మోసగాళ్లు ఇటీవల సిమ్ స్వాప్ స్కామ్‌లు చేస్తున్నారు. ఇందుకోసం నకిలీ సిమ్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ స్కామ్ బారిన పడకుండా ఉండేందుకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ సిమ్‌ను పాస్‌వర్డ్‌తో లాక్ చేయాలి. పాస్‌వర్డ్‌ను ఎట్టిపరిస్థితుల్లో కూడా ఎవ్వరికీ ఇవ్వొద్దు. బయట ఉన్నప్పుడు, మీ ఫోన్‌లో డేటా అయిపోతున్నప్పుడు పబ్లిక్ %ఔఱ-ఖీఱ%ని ఉపయోగించాల్సిన అవసరం ఉన్నట్లయితే, స్మార్ట్‌ఫోన్‌లో %ఎూచీ%ని డౌన్‌లోడ్ చేసుకోండి. ఇది మీ ఫోన్‌ను మోసాల నుండి రక్షిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ ఆధార్, బ్యాంకింగ్ సమాచారం యొక్క డిజిటల్ కాపీని ఫోన్‌లో ఉంచుతారు. కానీ సైబర్ అటాకర్లు ఫోన్ ని హ్యాక్ చేసి వాటిని తీసుకునే అవకాశం ఉంది. అందుకే ఫొటోల కోసం సెక్యూరిటీ పాస్ వర్డ్ పెట్టడం మంచింది.

## ఏకకాలంలో రెండేసి రాష్ట్రాలకు ఎన్నికలు: రాజీవ్ కుమార్



లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్ హర్యానా(అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ శుక్రవారం ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలదీనిపై రాజీవ్ కుమార్ మరింత వివరణ ఇస్తూ, గత పర్యాయం మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించామని, అప్పుడు జమ్మూకశ్మీర్ ఎన్నికల అంశం తెరపైకి రాలేదని అన్నారు. ఈ ఏడాది నాలుగు ఎన్నికలు ఉన్నాయని, ఇవి పూర్తయిన వెంటనే ఐదో రాష్ట్రానికి అసెంబ్లీకి ఎన్నికలు ఉంటాయని చెప్పారు. జమ్మూకశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర, జారా?ండ్, ఢిల్లీ ఎన్నికలు వరుసగా జరగాల్సి ఉన్నాయని చెప్పారు. భద్రతా బలగాలు అందుబాటులో ఉండే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రెండేసి రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. దీనికి తోడు, మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండటంతో పాటు వరుసగా పలు పండుగలు ఉండటం కూడా కారణాలని చెప్పారు.

## ఏఐ రంగంలో వెనుకపడ్డ గూగుల్.. కారణం ఇదే!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేస్‌లో టెక్ దిగ్గజం గూగుల్ వెనుకపడి ఉంది. దీనికి ప్రధాన కారణం రిమోట్ వర్క్ కాంపిటీటివ్ డ్రైవ్ కంటే వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కి ప్రాధాన్యమివ్వడమే అని గూగుల్ మాజీ సీఈఓ 'ఎరిక్ స్మిత్'ఆరోపించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎరిక్ స్మిత్ మాట్లాడుతూ.. ఓపెన్‌ఏఐ, ఆంత్రోపిక్ వంటి స్టార్టప్‌లు ఏఐ రంగంలో గణనీయమైన వృద్ధి సాధిస్తున్నాయని వెల్లడించారు. అయితే గూగుల్ ఏఐ రంగంలో విజయం సాధించడం కంటే కూడా వర్క్-లైఫ్ బ్యాలెన్స్, త్వరగా ఇంటికి వెళ్లడం వర్క్ ఫ్రమ్ హోమ్ వంటివి చాలా ముఖ్యమని గూగుల్ భావించిందని ఆయన అన్నారు.2001 నుంచి 2011 వరకు గూగుల్ సీఈఓగా వ్యవహరించిన ఎరిక్ స్మిత్ వేగవంతమైన సాంకేతిక పరిశ్రమలో పోటీ పడేందుకు అవసరమైన విధానాలను గురించి వెల్లడించారు. ఉద్యోగులను ఇంటి నుంచి పని చేయడానికి లేదా అనువైన షెడ్యూల్‌లను నిర్వహించడానికి అనుమతించడం వల్ల ప్రత్యర్థితో పోటీ పడలేమని పేర్కొన్నారు.గతంలో స్మిత్ ఆఫీస్ నుంచి పని చేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. సమర్థవంతమైన నిర్వహణను నిర్మించడానికి.. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఇది కీలకమని వాదించారు. అయిత్ గూగుల్ ప్రస్తుత పని విధానాలు స్మిత్ క్యారెక్టరైజేషన్‌కు భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం గూగుల్

# ఒకే స్కీమ్‌తో 2 బెనిఫిట్స్.. 'ఫ్రీడమ్ సిప్'తో అధిక రాబడి నెలకు రూ.10 వేల పెన్షన్!




మీరు మంచి పెట్టుబడి స్కీమ్ కోసం చూస్తున్నారా? ఒకటికి మించి బెనిఫిట్స్ ఇచ్చే పథకం కావాలనుకుంటే మీకు మ్యూచువల్ ఫండ్స్ ఫ్రీడమ్ సిప్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇటీవలి కాలంలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫ్రీడమ్ సిప్ లో రెండు రకాల బెనిఫిట్స్ ఉంటాయి. అధిక రాబడి అందించడంతో పాటు నెల నెలా పెన్షన్ అందుకోవచ్చు. ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.ప్రధానాంశాలు:మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేందుకు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి ఒకేసారి పెద్ద మొత్తంలో లంప్‌సమ్ ఇన్వెస్ట్‌మెంట్ చేయడం. రెండోది సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%యాఎర్‌వఎమ్‌ఱష ×అజవర్‌ఎవత్‌ాశ్రీఖఅ%) ద్వారా నెల నెల కొద్ది కొద్దిగా పెట్టుబడి పెట్టడం. ఇటీవలి కాలంలో చాలా మంది సిప్ పెట్టుబడులు పెడుతూ మంచి రాబడులు అందుకుంటున్నారు. రూ.500 నుంచి ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. దీర్ఘకాలంలో అధిక రాబడులు అందుకోవచ్చు. అలాగే మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్ (%ూఔూ%) సైతం ఉంటుంది. ఇందులో ఇన్వెస్ట్ చేసి నిర్దేశిత సమయం తర్వాత నెల నెలా పెన్షన్ తీసుకోవచ్చు. అయితే, ఈ రెండు బెనిఫిట్స్‌ని ఒకే స్కీమ్ ద్వారా పొందవచ్చు. కొన్ని మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.ఐసీఐసీఐ బ్యాంక్ కొద్ది రోజుల క్రితం ఫ్రీడమ్ సిప్ పేరుతో కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ రెండూ కలిసి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేసేందుకు ఒక నిర్దిష్ట కాల వ్యవధిని ఎంచుకోవాలి. 8 ఏళ్లు, 10 ఏళ్లు, 12 ఏళ్లు, 15 ఏళ్లు ఇలా మీకు నచ్చిన టెన్యూర్ ఎంచుకోవాలి. ఈ టెన్యూర్ వరకు మీకు నచ్చిన మొత్తంలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పొదుపు చేసుకుంటూ వెళ్లాలి. సాధారణంగా టెన్యూర్ ముగిసిన తర్వాత మీ కార్పస్ మొత్తం తిరిగి వచ్చేస్తుంది. కానీ, ఫ్రీడమ్ సిప్ ఎంచుకుంటే ఒకేసారి కార్పస్ ఇవ్వకుండా దానికి సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ అప్లయ్ అవుతుంది.అంటే మీ సిప్ టెన్యూర్ పూర్తయిన తర్వాత ఒకేసారి డబ్బులు తీసుకోకుండా మీ అవసరాలకు అనుగుణంగా నెలవారీగా నిర్దిష్ట మొత్తాన్ని తీసుకోవచ్చు. దీన్నే సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ అంటారు. మిగిలిన సొమ్ములను ఇతర స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. ఇలా మీ డబ్బులపై మళ్లీ రాబడి వస్తుంటుంది. దీంతో మీకు డబుల్ బెనిఫిట్ కలుగుతుంది. మీ అవసరాలకు తగినట్లుగా నెల నెలా డబ్బులూ వస్తాయి. బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లి.. వేల కోట్లకు అధిపతిగా!నెలకు రూ.10 వేల పెన్షన్ ఎలా?ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం చూసుకుంటే నెలకు రూ.10 వేల పెన్షన్ ఎలా రావాలో తెలుసుకోవచ్చు. మీరు 8 ఏళ్ల పాటు నెలకు రూ.10 వేలు సిప్ చేశారు అనుకుందాం. మీ మెచ్యూరిటీ టెన్యూర్ మిగిసిన తర్వాత మీకు నెల కు రూ.10 వేలు వెనక్కి తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతకన్నా తక్కువా లేదా ఎక్కువ సైతం ఎంచుకోవచ్చు. ఒక వేళ మీరు 10 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుంటే నెలకు రూ. 15 వేల చొప్పున %ూఔూ% తీసుకోవచ్చు. ఇదే ఫార్ములాను 30 ఏళ్ల వరకు కొనసాగించినట్లయితే నెలకు రూ.1.20 లక్షల వరకు అందుకోవచ్చు.బండ తిరుపతిరచయిత గురించిబండ తిరుపతిబండ తిరుపతి సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ రోజూ బిజినెస్ రంగానికి సంబంధించిన వార్తలు రాస్తుంటారు. పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లు, బంగారం వెండి ధరలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందిస్తుంటారు. తిరుపతికి జర్నలిజంలో ఐదేళ్లకుపైగా అనుభవం ఉంది. గతంలో ప్రముఖ మీడియా సంస్థల్లో బిజినెస్, నేషనల్, స్పోర్ట్స్ డెస్కుల్లో పనిచేశారు.... మరింత చదవండి

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com